ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/69/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 28.08.2024 (బుధవారం) నుండి 01.09.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26 నుండి 33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులలో (27.08.2024 మధ్యాహ్నం 0100 గంటల నుండి 30.08.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు తరువాత రెండు రోజులలో (30.08.2024 ఉదయం 0830 గంటల నుండి 01.09.2024 ఉదయం 0830 గంటల వరకు) చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 25 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

మొదటి రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రెండవ రోజు: రాష్ట్రంలోని వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

మూడవ రోజు: రాష్ట్రంలో ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

నాల్గవ రోజు: రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

నాల్గవ రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రాష్ట్రంలోని జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని తీసివేయాలి.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను.
- రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- టామాట పంటను స్టేకింగ్ చేయడం ద్వారా మొక్కలు క్రింద పడిపోకుండా ఉండి పంట నాణ్యత భాగా ఉంటుంది.
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.
- వర్షాధార పంటలైన ప్రత్తి, మొక్కజొన్న మరియు కంది మొదలగు పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.

### వరి

- ఆలస్యంగా సాగు చేసే నార్లు పోసుకోవడానికి సమయం లేని రైతులు వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి స్వల్ప కాలిక వరి రకాలను నేరుగా విత్తే పద్దతిలో విత్తుకోవడము వలన సమయము మరియు పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు.

- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు గుంట నారుమడికి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలను ఇసుకలో కలిపి నారుమడిలో చల్లుకోవాలి.
- వరిలో దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతీ రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలి బాటను తూర్పు పడమర దిశలలో ఏర్పాటు చేసుకోవాలి. దీని వలన గాలి వెలుతురూ భాగా సోకుతుంది అదే విధంగా పురుగు మందులు మరియు ఎరువులను సులభంగా వేసుకోవచ్చు.
- ముందస్తు చర్య నివారణ భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు నివారించుకోవచ్చును.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు, పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు
    - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
    - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు 2మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేబ్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో జింక్ దాతువు లోపం గమనించడమైనది. నివారణకు 2గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- వరిలో సుడిదోమ గమనించడమైనది. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ @ 1.5గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ప్రత్తి

- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార ప్రత్తి పంటలో రెండవ దఫా, మూడవ దఫా మరియు నాల్గవ దఫా పైపాటు నత్రజని మరియు పొటాషియం ఇచ్చే ఎరువులను 40, 60 మరియు 80 రోజుల తరువాత పంటకు అందించాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పిండినల్లి గమనించడమైనది. నివారణకు
    - పొలం చుట్టు ఉన్న కలుపు మొక్కలను నివారించాలి
    - 3 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2గ్రా. ఎసిఫేట్ + 1మి.లీ. ట్రైటాన్ లేదా సోడోవిట్ లేదా 0.5 to 1.0 గ్రా. సర్ఫ్ మందును లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
    - గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి
    - ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి
    - 0.5గ్రా. ఇమమేక్ టిన్ బెంజోఎట్ లేదా 0.3మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో కాండం తొలుచు ముక్కు పురుగు గమనించడమైనది. నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిపాస్ లేదా 2మి.లీ. ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజోన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.

## సోయాచిక్కుడు

- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 1 మి.లీ. నోవల్యూరాన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- సోయాచిక్కుడులో తెల్ల దోమ గమనించడమైనది. నివారణకు, 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పేరుశనగ**

- పేరుశనగలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. హెక్సాకోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి మొక్కలు భాగా తడిచేలాగా పిచికారి చేయాలి.

**మిరప**

- మిరపలో వేరు పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 1.0గ్రా. ఇమిడాక్లోప్రిడ్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేలా పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమిథాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో నల్లి (క్రింది ముడత) గమనించడమైనది. నివారణకు, 0.4గ్రా. ఎమమేక్టిన్ బెంజోఎట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**టమాట**

- టమాట నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**బీర**

- బీర పంటలో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు 2మి.లీ. డైమిథోఎట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- బీర పంటలో ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి 10రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చెయ్యాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి